సిఇసి జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలి : ఐద్వా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఓటర్ల జాబితా నిర్వహణ, ఎన్నికల సంఘం పనితీరుపై వస్తోన్న అభ్యంతరాల నేపథ్యంలో సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె శ్రీదేవి, వి సావిత్రి శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రజాస్వామిక హక్కు అని, ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు, చేర్పులు, డేటా నిర్వహణ తదితర అంశాల్లో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాపై ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదేనని తెలిపారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని కాపాడేందుకు ఆరోపణలు, అభ్యంతరాలపై సమగ్ర విచారణ అవసరమని పేర్కొన్నారు. సిఇసికి వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు చేపడుతున్న నిరసనలకు ఐద్వా మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 28న నిర్వహించే 'యూత్ ఫర్ డెమోక్రసీ' కార్యక్రమాల్లో యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అక్టోబరు 2న జిల్లా కేంద్రాల్లో ప్రదర్శనలు నిర్వహించాలని కోరారు.

ఓటు హక్కు పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ఎన్నికల సంఘం జవాబుదారీతనం కోసం ప్రజాస్వామ్యవాదులు, మహిళలు, యువత, పౌరసమాజ సంస్థలు ఉద్యమించాలని కోరారు.

ఇసిఐ నిర్ణయాలు ప్రజాస్వామ్యానికి పెను ముప్పు

- మాజీ మంత్రి సాకే శైలజానాథ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల తీసుకున్న నిర్ణయాలు ప్రజాస్వామ్యానికి పెనుముప్పని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆర్టికల్ 324ను కాలరాసి వన్ మ్యాన్ ఆటోక్రసీ నడుపుతున్నారని, కమిషనర్ల 14 అభ్యంతరాలను తొక్కిపెట్టిన సిఇసి జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలని కోరారు. 2024 ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ రోజు నమోదైన శాతానికి, ఆ తర్వాత నాలుగు రోజులకు ఇసి అధికారికంగా ప్రకటించిన శాతానికి మధ్య అనూహ్యమైన భారీ వ్యత్యాసం ఉండటం ట్యాంపరింగ్ అనుమానాలకు బలం చేకూరుస్తోందన్నారు. కమిషనర్ల మధ్య నెలకొన్న భేదాభిప్రాయాలపై ప్రజలకు తగిన వివరణ ఇవ్వాలని, గత ఎన్నికల్లో జరిగిన గణాంకాల తేడాలు, వ్యవస్థాగత లోపాలపై విస్తృత చర్చ జరిగి

హోసూరు ఉల్లి రైతు విలవిల

- ఎల్‌నినో ప్రభావంతో ఎండిపోయిన పంట
- కనీసం కనిపించని సాగు ఆనవాళ్లు
- ఇ- క్రాప్ నమోదుకు పంట చూపించాలని అధికారుల షరతు



ఆనవాళ్లు లేకుండా ఎండి పోయిన ఉల్లి

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ఓ పక్క ఎల్‌నినో దెబ్బ... మరోపక్క కనిపించని వర్షం జాడ... అన్నీ వెరసి నష్టాల్లో రైతులు. తొలకరిని నమ్ముకుని వేల ఎకరాల్లో పంట సాగుచేస్తే... చినుకు లేక పంటలు ఎండిపోయి రైతులకు నిరాశే మిగిలింది. ఇది... కర్నూలు జిల్లా పత్తికొండ మండలం హోసూరు ఉల్లి రైతుల పరిస్థితి.

హోసూరు గ్రామంలో ఖరీఫ్‌లో ఆరు వేల ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేస్తుంటారు. వాటిలో అత్యధికంగా ఉల్లి పంటను సాగు చేస్తారు. ఖరీఫ్‌లో ఉల్లి పంట సాధారణ సాగు మూడు వేల ఎకరాలు కాగా గతేడాది 4,600 ఎకరాల్లో వేశారు. ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభంలో కొంత చిరుజల్లులు కురిసిన తరువాత వాన జాడ లేకుండా పోయింది. మే చివరి వారం, జూన్‌లో కురిసిన తొలకరి వర్షాలను నమ్ముకుని హోసూరు గ్రామంలో 3,500 ఎకరాల్లో ఉల్లి సాగు చేశారు. పత్తికొండ మండలంలో జులైలో 91.40 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా కేవలం 12 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. ఆగస్టులో 99.20 మిల్లీమీటర్లు కురవాల్సి ఉండగా 74.60 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైంది. మొలకెత్తిన ఉల్లి పంటను కాపాడుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో మొలకెత్తిన ఉల్లి పంట ఎండిపోయింది. దీంతో, ఎకరాకు సుమారు రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు పెట్టుబడి పెట్టి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. హోసూరు మొత్తం సాగైన 3,500 ఎకరాల్లో 800 ఎకరాలకు హంద్రీనీవా నుంచి కాలువల ద్వారా నీరందడంతో వాటిల్లో మాత్రమే ఉల్లి పంట పెరిగింది. మిగిలిన 2,700 ఎకరాల్లో ఉల్లి ఎండిపోయింది. సగానికి పైగా పొలాల్లో అసలు పంట నామరూపాలు లేకుండా ఎండిపోయింది. జిల్లా కలెక్టర్, స్థానిక అధికారుల సూచనతో ఆగస్టు నెలలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద రైతులు ఉల్లి పంటకు బీమా చేయించుకున్నారు. అయితే, ప్రస్తుతం పొలంలో ఉల్లి పంట ఉంటేనే ఇ క్రాప్ పంట నమోదు చేస్తామని హార్టికల్చర్ అధికారులు చెబుతున్నారు. హోసూరులో సాగైన 3,500 ఎకరాల్లో పంట ఆనవాళ్లు చూపించిన 1,200 ఎకరాలకు మాత్రమే ఈ క్రాప్ చేశారు. అందులో హంద్రీనీవా కాలువ కింద 800 ఎకరాలు ఉండగా ఎండిపోయిన 2,700 ఎకరాల్లో 400 ఎకరాలకు మాత్రమే ఇ క్రాప్ నమోదు చేశారు. పంట పూర్తిగా ఎండిపోయి నామరూపాలు లేకుండా పోయిన రైతులు ఇ క్రాప్ నమోదు కాక ఆందోళనలో పడ్డారు.

మొలకెత్తి ఎండిపోయింది...

'నేను రెండు ఎకరాల ఉల్లి పంట వేశాను. తొలకరి వర్షాలకు ఉల్లి అరకొరగా మొలకెత్తింది. సుమారు 60 రోజులు వర్షం కురవలేదు. పది రోజుల కిందట ఎండలు విపరీతంగా ఉండడంతో పంట అంతా ఎండిపోయింది. పంట నమోదు చేయాలని అధికారులను అడిగితే ఉల్లి పంట లేదని పంట నమోదు చేయలేదు. ఇన్సూరెన్స్ కట్టుకున్నాను. ఏం చేయాలో తెలియడం లేదు. రెండు ఎకరాలకు రూ.లక్ష వరకూ పెట్టుబడి పెట్టాను. వర్షాలు సరిగ్గా కురిసి పంట చేతికి అంది ఉంటే ఎకరాకు 70 క్వింటాళ్ల చొప్పున మొత్తం 140 క్వింటాళ్లు పండేవి. ప్రస్తుతం ఉన్న ధర ప్రకారం క్వింటా రూ.4,500 లెక్కన మొత్తం రూ.6.30 లక్షలు వచ్చేవి. ఖర్చు మొత్తం తీసేసినా కనీసం రూ.3 లక్షలు మిగిలేవి. ఇప్పుడు అంతా నష్టమే.



- రైతు పుల్లూరు పకీరప్ప, హోసూరు, పత్తికొండ మండలం.

ఉల్లి ఆనవాలు చూపిస్తే నమోదు చేస్తాం...

పంట పొలాలలో రైతు ఉల్లి పంట ఆనవాలు చూపిస్తే పంట నమోదు చేస్తాం. ఏ రైతు నష్టపోకుండా ఆదుకుంటాం. పంట పరిశీలించి నమోదు చేయాలని స్థానిక అధికారులకు చెప్పాం.

- రాజాకృష్ణ రెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి

కరువుతో రైతులు సతమతం

- అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలి
- శ్రీ సత్యసాయి జిల్లాలో సిపిఎం జీపుజాతా ప్రారంభం



మడకశిర మండలం చీపులేటిపల్లి గ్రామంలో ఎండిపోయిన చెరువును పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - మడకశిర టౌన్

తీవ్రమైన కరువుతో శ్రీ సత్యసాయి జిల్లాలోని అన్ని మండలాల రైతులు సతమతం అవుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి అన్నదాతలను ఆదుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. కరువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యాన జిల్లాలో జీపుజాతా శనివారం ప్రారంభమైంది. మడకశిరలో ప్రారంభం అయిన జాతా పరిగి, చిలమత్తూరు, హిందూపురం తదితర మండలాల్లో కొనసాగింది. ఆయా మండలాల్లో జాతా బృందం పొలాల్లోకి వెళ్లి పంటలను పరిశీలించి, రైతులతో మాట్లాడింది. వర్షాభావంతో పంటలు మొత్తం చేతికందకుండా పోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మడకశిర పట్టణంలోని జాతా ప్రారంభం సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ఎల్‌నినో నేపథ్యంలో జిల్లాలో పంటలను రైతులు మొత్తం నష్టపోయారని, జిల్లాలోని 33 మండలాలనూ కరువు మండలాలుగా ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రతి మండల కేంద్రంలోనూ పశుగ్రాసం కేంద్రాలు ఏర్పాటు చేసి ఆదుకోవాలని, హంద్రీనీవా నీటితో జిల్లాలోని అన్ని చెరువులనూ నింపాలని, ఉపాధి హామీ పనిదినాలు విరివిగా కల్పించాలని కోరారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు, పంట సాగు చేయని రైతులకు ఎకరాకు రూ.20 వేలు నష్టపరిహారం ఇవ్వాలని, కౌలు రైతులకు ఇదే రకంగా నష్టపరిహారం ఇవ్వాలని, బ్యాంకుల్లో రైతుల రుణాలన్నింటినీ మాఫీ చేసి కొత్త రుణాలివ్వాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి హరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, సిఐటియు మండల కార్యదర్శి శ్రీనివాసులు, సిపిఎం జిల్లా నాయకులు రామాంజనేయులు, యోగానంద వీరేష్, బాబా, రమేష్ గౌస్ గోవిందప్ప పాల్గొన్నారు.

13 కేజీల గంజాయి చాకెట్లు స్వాధీనం

- ముగ్గురు నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-శంఖవరం(కాకినాడ జిల్లా)

కాకినాడ జిల్లా తుని రైల్వే స్టేషన్‌లో 13 కేజీల గంజాయి చాక్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు... గురువారం సాయంత్రం ముగ్గురు యువకులు హౌరా-చెన్నై మెయిల్ రైలు నుంచి తుని రైల్వేస్టేషన్లో మూడు లగేజీ బ్యాగులతో దిగారు. స్టేషన్ లో వారు అనుమానాస్పదంగా సంచరించడంతో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. వారి బ్యాగుల్లో గంజాయి చాక్లెట్లు ఉన్నట్లు గుర్తించారు. వారి నుంచి 13 కేజీల గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. మనోజ్ ప్రధాన్, సంబునాథ్ జనా, అజయ్ జనాను అదుపులోకి తీసుకున్నారు. వీరంతా ఒడిశాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వీరిని శనివారం కోర్టులో హాజరు పర్చగా రిమాండ్ విధించారు. ఈ సమావేశంలో తుని జిఆర్‌పి ఎస్ఐ వి.సత్తిబాబు, ఆర్‌పిఎఫ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సిఐటియు రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఉద్యోగుల పోరాటాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ నర్సింగరావు, ఎవి నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు క్షేత్రస్థాయిలో ప్రజలకు వివిధ రకాల సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. వివిధ శాఖలు.. సచివాలయ ఉద్యోగులకు టార్గెట్లు విధిస్తూ వేధింపులకు గురిచేయడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 'ఎస్ఐఆర్' పేరుతో ఉద్యోగులపై ఒత్తిడి పెంచుతున్నారని తెలిపారు. కర్నూలు కార్పొరేషన్‌కు చెందిన మహ్మద్ హాన్సేన్ అనారోగ్యంతో ఉన్నప్పటికీ విధులకు హాజరుకావాలని ఒత్తిడి చేయడంతో ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. నిత్యం వివిధ రకాల సర్వేల భారంతో సచివాలయ ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వహించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పని ఒత్తిడితో మరణించిన సచివాలయ ఉద్యోగుల కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించి, వారి వారసులకు వెంటనే ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే నోషనల్ ఇంక్రిమెంట్లు వెంటనే మంజూరు చేయాలన్నారు. ఆటోమెటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్‌ను అమలు చేయాలని, నిర్దిష్ట ప్రమోషనల్ చానల్ కల్పించాలని కోరారు. ఉద్యోగులకు నష్టదాయకంగా ఉన్న జిఓ నెంబరు 11ను రద్దు చేసి, సర్వేల భారాన్ని తగ్గించాలన్నారు. గతంలో జారీ చేసిన జిఓ 5 ప్రకారం రేషనలైజేషన్ ప్రక్రియను పునసమీక్షించాలని డిమాండ్ చేశారు. ప్రొబేషన్ ఆలస్యమైన తొమ్మిది నెలలకు సంబంధించిన ఎరియర్స్‌ను చెల్లించాలని కోరారు.

రుషికొండ ప్యాలెస్‌పై త్వరలో తుది నిర్ణయం

- ఆతిథ్యరంగానికి వినియోగించేలా కార్యాచరణ
- నేడు రాజమండ్రిలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు
- మంత్రి కందుల దుర్గేష్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి

విశాఖపట్నంలోని రుషికొండ ప్యాలెస్ వినియోగంపై త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆమోదంతో కేబినెట్ సబ్‌కమిటీ నివేదిక ఆధారంగా, సిఆర్‌జెడ్ నిబంధనలకు అనుగుణంగా భవిష్యత్ కార్యాచరణ ఖరారు చేస్తామని చెప్పారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం హుకుంపేటలోని పర్యాటక శాఖ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రుషికొండలోని నిర్మాణాలు హోటల్ నిర్వహణకు అనుకూలంగా లేవని, దీంతో కంపెనీలు ముందుకు రావడం లేదన్నారు. వీటిని పర్యాటక శాఖ స్వాధీనం చేసుకుంటుందని చెప్పారు. గతంలో రుషికొండ రిసార్టు ద్వారా పర్యాటక శాఖకు ఏటా సుమారు రూ.15 కోట్ల ఆదాయం వచ్చేదని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన నిర్మాణాలతో ఆదాయాన్ని కోల్పోయిందన్నారు. రుషికొండలో మొత్తం తొమ్మిది ఎకరాల విస్తీర్ణం ఉండగా, 7.5 ఎకరాలు సిఆర్‌జెడ్ పరిధిలో ఉన్నాయని, కేవలం 1.5 ఎకరాల్లోనే నిర్మాణాలకు అవకాశం ఉంటుందని వివరించారు. నిబంధనలను పాటిస్తూ వీలైనంత త్వరగా ప్యాలెస్ వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ నెల 27న రాజమహేంద్రవరం వేదికగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లోనూ అధికారికంగా వేడుకలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 2027లో గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రారంభించినట్లు తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పుష్కరాలకు కర్టెన్‌రైజర్‌గా ఉపయోగించుకుంటూ 'ది గోదావరి కాల్స్' కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు.

ఫొటోల నిబంధన ఉపసంహరించుకోవాలి

- కర్నూలు కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీల ఆందోళన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

తమపై అదనపు పని భారాన్ని మోపడం వెంటనే నిలిపివేయాలని, రోజుకు ఎనిమిది ఫొటోలు అప్‌లోడ్ చేయాలనే నిబంధనను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కర్నూలు కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీలు నిరసన ప్రదర్శన చేపట్టారు. సిఐటియు, ఎఐటియుసి నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. అంజిబాబు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి లెనిన్‌బాబు, గ్రామీణ మహిళ సంఘం జిల్లా కన్వీనర్ పి. నిర్మల, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి లలితమ్మ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటమ్మ మాట్లాడారు. రోజురోజుకూ అంగన్‌వాడీ కార్యకర్తలపై అదనపు పనిభారం మోపుతున్నారని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కర్నూలు జిల్లాలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఉదయం నుంచి సాయంత్రం వరకు రోజుకూ ఎనిమిది ఫొటోలు అప్‌లోడ్ చేయాలనే నిబంధన విధించడం సరికాదన్నారు. వెంటనే నిబంధనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు సామాజిక పింఛన్ల విషయంలో ఉన్న వివక్షను తొలగించి, గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన వారికి కూడా పింఛన్లు అందించాలని కోరారు. అంగన్‌వాడీల సమస్యలపై జిల్లా అధికారులు స్పందించకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఐసిడిఎస్ పిడి విజయకు వినతిపత్రం అందజేశారు. సిఐటియు, ఎఐటియుసి నాయకులు పాల్గొన్నారు.

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE LIMITED

రిజిస్టర్డ్ కార్యాలయం : "167-169" [illegible] లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600 015.

శ్రీ ఎం. రామ కృష్ణ మూర్తి (RLM), మొ. నెం. 9515154512, శ్రీ రఘు వి ఎస్ (ZRM) మొ. నెం. 9886273806

అనుబంధం-IV-A (నియమం 8 (6) కు) [illegible]

ఈ-వేలం కమ్ అమ్మకం కొరకు ప్రజా ప్రకటన (అనుబంధం - IV-A) (నియమం 8(6))

[illegible]

ఫ్లాట్ నెం. / Lan No: AP/MAD/GRMK/A000000212 [illegible]

Lan No: AP/MAD/GRMK/A000000048 [illegible]

Lan No: AP/MAD/KAIG/A000000001 [illegible]

[illegible]

DBS

వేలం ప్రకటన

మా బ్యాంక్ యొక్క క్రింద పేర్కొనబడిన నగల రుణ ఖాతాదారులు, మా పునరావృత రిమైండర్లు మరియు వారి నమోదిత చిరునామాకు ఇప్పటికే పంపిన రిజిస్టర్డ్ పోస్ట్ (అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ) అందినప్పటికీ తమ రుణ ఖాతాలను పరిష్కరించుకోవడంలో విఫలమయ్యారని తెలియజేయడమైనది.

క్రింద పేర్కొన్న వేలం తేదీన లేదా అంతకంటే ముందు పూర్తి రుణ మొత్తాన్ని చెల్లించి ఖాతాను క్లియర్ చేయని పక్షంలో, తాకట్టు పెట్టిన వస్తువులను తదుపరి నోటీసు లేకుండా, నిర్దేశిత తేదీన ఉదయం 11:00 గంటలకు లేదా తదుపరి అనుకూలమైన తేదీన బ్యాంక్ ప్రాంగణంలో లేదా ఈ-వేలం ప్లాట్‌ఫామ్ ద్వారా బహిరంగ వేలం విక్రయం చేయబడుతుంది. దీని ద్వారా వచ్చే ఆదాయం బ్యాంక్ బకాయిల పూర్తి సంతృప్తి కోసం ఉపయోగించబడుతుంది.

వేలం తేదీ : 30.10.2026

రిఫరెన్స్ నెం.	వినియోగదారుని పేరు	బ్రాంచ్ పేరు	స్థూల బరువు	నికర బరువు
65439531	ధర్మారెడ్డి మస్తానమ్మ	అన్నమయ్య సర్కిల్, తిరుపతి	33.40	31.80
65439027	జయలక్ష్మి వల్లూరి	అన్నమయ్య సర్కిల్, తిరుపతి	98.80	87.10
65439391	కడ మంగిల్ ఆదిల్	అన్నమయ్య సర్కిల్, తిరుపతి	33.20	32.30
65439665	వి వి దీనెంబరి	అన్నమయ్య సర్కిల్, తిరుపతి	6.20	6.00
18437745	ఎ విజయ ప్రభు	చిత్తూరు	15.70	15.40
18437754	తిండివాయం బాలు కుమార్	చిత్తూరు	200.90	169.50
18436676	కె.పుష్పాంజలి	చిత్తూరు	8.40	8.00
18437417	కె.పుష్పాంజలి	చిత్తూరు	196.20	194.40
20637760	బిల్లం వెంకట సుబ్బయ్య	కడప	51.00	47.80
20638033	గజ్జల వేణుగోపాల్ రెడ్డి	కడప	47.90	45.90
20637557	మట్టుపల్లి బాల మురళీ కృష్ణ మూర్తి	కడప	134.00	114.00
20637548	మట్టుపల్లి బాల మురళీ కృష్ణ మూర్తి	కడప	212.40	184.40
20637511	మట్టుపల్లి పవన్ కుమార్	కడప	36.00	30.00
20638060	మట్టుపల్లి పవన్ కుమార్	కడప	14.30	13.00
20638097	మట్టుపల్లి పవన్ కుమార్	కడప	24.30	20.00
20638103	మట్టుపల్లి పవన్ కుమార్	కడప	18.60	17.60
20637724	పొదుమామిళ్ళ ప్రకాష్	కడప	8.30	7.60
23033445	బందర్ల హరీష్	రాయ్చూర్ సంధ్యా	21.30	20.70
54737129	అరవ ఉత్తరమ్మ	ప్రొద్దుటూరు	245.00	207.50
54738705	బల్లారి కేశవులు	ప్రొద్దుటూరు	29.80	28.00
54737235	కమలాపురం కృష్ణకుమారి	ప్రొద్దుటూరు	29.70	28.00
54736944	కండమూరు మహమ్మద్ హనీఫ్	ప్రొద్దుటూరు	108.00	89.00
54736935	కండమూరు రేష్మా	ప్రొద్దుటూరు	164.70	141.00
54736801	కొగటం భరత్ కుమార్	ప్రొద్దుటూరు	8.30	7.50
54738404	మండల మల్లికార్జున	ప్రొద్దుటూరు	59.90	50.00
54736786	షేక్ ఖాసిం పీర్	ప్రొద్దుటూరు	181.80	159.00
54737350	యేటూరు చంద్ర శేఖర్	ప్రొద్దుటూరు	44.20	41.20
54737369	యేటూరు చంద్ర శేఖర్	ప్రొద్దుటూరు	45.90	41.40

స్థలం : చెన్నై
తేదీ : 25.09.2026

అధికారిక అధికారి
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్

[illegible]

సబ్ స్టి ట్యూటెడ్ సర్వీసు నోటీసు

చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో..

O.S No. 361/2024

పిటీషన్
చేట ప్రమీల ...వాది

V/s

1. శిఖాకొల్లి లలిత కుమారి అండ్ అదర్స్ ... ప్రతివాదులు

టు :
1) శిఖాకొల్లి లలిత కుమారి
W/o సత్యనారాయణ (లేట్) (D1)
R/o వెదుళ్ళపల్లి, వెస్ట్ బాపట్ల, బాపట్ల జిల్లా.
2) రేపాల వెంకటకృష్ణ సత్యమూర్తి,
H/o రేపాల హైమావతి (లేట్) (D2)
3) యాదా పావని
D/o రేపాల వెంకటసత్యమూర్తి, (D3)
4) బీలా క్రాంతి,
D/o రేపాల వెంకటసత్యమూర్తి, (D4)
5) రోహిణి D/o రేపాల వెంకటసత్యమూర్తి, (D5)
డోర్ నెంబర్ 4-4-3, రాయప్ప రాజా స్ట్రీట్, రెడ్డినగర్ విజయవాడ.

వాది ప్రతి వాదులపై భాగ పంపిణీ దావాను దాఖలు చేసి యున్నారు మరియు దావా విచారణ పూర్తి అగు వరకు దావా ఆస్తుల ప్రతివాదులు అమ్మకుండా I.ANo.1/24లో నోటీసులు తీసుకొన కుండా [illegible] శ్రీ కోర్టు వారు సబ్ స్టి ట్యూటెడ్ సర్వీసు ద్వారా దావా నమోదు మరియు I.A No: 1/24లో నోటీసులు జారీ చేయ మని ఉత్తర్వులు ఇచ్చినారు కావున పై ప్రతివాదులు ది.28-09-2026న చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో జాని న్యాయ [illegible] ద్వారా గాని ఉదయం 10:30 నిముషాలకు [illegible] హాజరయ్యి పై నెంబర్ కేసులో అక్షేపణలు తెలియజేసుకున్న వలసినదిగా యుండు వెంట కోరడమైనది. లేనిచో కేసు మీ పరోక్షమునందు తీర్మానించబడునని [illegible] తెలియ జేయడమైనది.

సం/-
M.V CHALAPATHI RAO
Advocate,
Paparajuthota,
CHIRALA-523155

INDOGULF CROPSCIENCES LTD
D.No.46-56, Agro Nagar,
Ibrahimpatnam Mandal,
NTR Road, Tummalapalem - 521241

In pursuance to the Order No. S.O. 2900 (E), dated **24-10-2015**, issued by the Department of Agriculture and Co-Operation, Ministry of Agriculture, Govt. of India.
M/s. INDOGULF CROPSCIENCES LTD hereby notifies that it intends and sell commercially its 100% water soluble mixture fertilizer as per the specifications given below

S.No	Product Combination	Brand Name
1.	N:P:K 13:00:45	PRADHAN PLUS
2.	N:P:K 19:19:19	PRADHAN
3.	NPK 13:40:13	GREEN GOLD
4.	NPK 21:21:21+TE LIQUID	GREEN POWER
5.	NPK 25:16:12+TE WSF	PRADHAN TOPPER

Contact No:- 9618765434
E-Mail ID :-
Hyderabad@groupindogulf.com
krishnanalla@groupindogulf.com
Shravan@groupindogulf.com

ABHIPRAKASH GLOBUS PVT. LTD
72-131/A
(Assessment No.1021092487),
Bonthapadudonka, Etukururoad,
Guntur-522003, AP

In pursuance to the Order No. S.O. 2900 (E), dated **24-10-2015**, issued by the Department of Agriculture and Co-Operation, Ministry of Agriculture, Govt. of India.
M/s ABHIPRAKASH GLOBUS PVT. LTD hereby notifies that it intends and sell commercially its 100% water soluble mixture fertilizer as per the specifications given below

S.No	Product Combination	Brand Name
1.	NPK 21:21:21+TE LIQUID	JALPARI
2.	NPK 25:16:12+TE WSF	AADAM
3.	NPK 10-34-0	JALPARI 44
4.	NPK 11:11:8	JALPARI 30

Contact No:- 7082013279
E-Mail ID :-
guntur@apglobus.com
ndprasad@apglobus.com
Shravan@groupindogulf.com